RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 43 పేజీలు - 08 శనివారం 10 జనవరి 2026

## బోర్డు నిర్వహణకు నిధులివ్వండి.. ఏపీ, తెలంగాణకు కేఆర్ఎంబీ లేఖ

### - జీఆర్ఎంబీలోనూ నిధులకు కటకట

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 9 :** బోర్డు నిర్వహణకు నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రస్తుతం టెలిమెట్రీల ఏర్పాటు కోసం విడుదల చేసిన నిధులను వినియోగించు కుంటున్నామని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. ఏపీ, తెలంగాణకు మరోసారి లేఖ రాసింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం కేఆర్ఎంబీ నిర్వహణకు అవసరయ్యే బడ్జెట్‌ను రెండు రాష్ట్రాలు చెరిసగం భరించాల్సి ఉన్నది.గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ప్రస్తుతం బోర్డు నిర్వహణ కోసం రూ.11.50 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన ఏపీ, తెలంగాణ.. ఆ నిధులు సమాన నిష్పత్తిలో చెల్లించాల్సి ఉన్నది. కానీ, ఇప్పటివరకు బడ్జెట్‌లో ఆమోదించిన నిధులను విడుదల చేయలేదు. వచ్చే నెల జీతాల చెల్లింపు అసాధ్యమని అధికారులు చెప్తున్నారు.

# వివాదాలు కాదు..

# పరిష్కారాలు ముఖ్యం

- ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి
- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం





**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 9 :** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని మిగతా2లో...



2లో

### జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు

# బడ్జెట్ సమావేశాలు

● తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ● 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం ● యధావిధిగా ఫిబ్రవరి1ననే బడ్జెట్ ప్రసంగం

### రచ్చకెక్కిన బెంగాల్

# రాజకీయం

● ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన ● మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి

● విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్



**తొలి అక్షరం/కోల్‌కతా,జనవరి 9 :** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై మిగతా2లో...

### పిఠాపురంలో గొడవలు చేస్తామంటే

# ఏరిపారేస్తా...

- అవాస్తవాలు వైరల్ చేస్తూ చూస్తూ ఊరుకోను
- శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలి
- పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి
- పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- సంక్రాంతి అందరి పండగగా జరుపుకోవాలని పిలుపు



**తొలి అక్షరం/కాకినాడ,జనవరి 9 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సుమారు రూ.3 వందల కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పీఠికాపుర సంక్రాంతి మహోత్సవంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గలో కొందరు గొడవలు సృష్టించేందుకు వస్తే ఇక్కడే తాను తిష్టవేసి ఏరి పారేస్తానని హెచ్చరించారు. మిగతా2లో...



## ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

- దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి
- స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు
- శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక
- మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి

**తొలి అక్షరం/తిరుమల,జనవరి 9 :** వైకుంఠ ద్వార దర్శనాలను అద్భుతంగా జరిపామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. టీటీడీ ఏర్పాటుచేసిన సౌకర్యాలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారని ఛైర్మన్ తెలిపారు.వైకుంఠ ద్వార దర్శనాల విజయవంతంపై తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఏఈవో వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాటు చేసిన మిగతా2లో...

### సంస్కృతి,సంప్రదాయాలను

# కాపాడుకోవాలి

● పండగల విశిష్టతను బాగా చాటాలి ● సంక్రాంతి అంటే నాకు ఎంతో ఇష్టం ● ఇందిర పుణ్యమా అని రాజకీయాల్లోకి వచ్చా ● విశాఖ సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు



2లో

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు

బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జనార్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 9 :** సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. మిగతా2లో...

### ఉర్దూ వర్సిటీ భూముల

# జోలికి రావద్దు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్ హెచ్చరిక




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 9 :** మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం మిగతా2లో...

### ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు

# ఎదురు దెబ్బలు

పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది



**తొలి అక్షరం/రాయ్‌పూర్,జనవరి 9 :** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధా లను పోలీసులకు మావోయి స్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయి స్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించా రు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు మిగతా2లో...

# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

**తొలి అక్షరం/విశాఖపట్నం, 9:** భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు. విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.

# వివాదాలు కాదు..పరిష్కారాలు ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లాడాలి కానీ వారి భూములు గుంజుకుంటున్న తమ ప్రభుత్వంపై స్పందించకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గతంలో తెలంగాణలో జరిగిన ఉద్యమం వల్లనే హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాలు త్యాగాల ఆధారంగా ఏర్పడిన యూనివర్సిటీని రియల్ ఎస్టేట్ కోసం వాడటం దారుణమని మండిపడ్డారు. గతంలో మేము నిజాం కాలేజీలో హాస్టల్ లేదు అంటే ప్రభుత్వ నిధులతో హాస్టల్ కట్టించామని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీకి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కావలసిన విస్తరణ సౌకర్యాలకు నిధులు కూడా కేటాయించి అండగా నిలబడతామని భరోసానిచ్చారు.

# ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

(ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలి స్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలి అక్షరం/ఖమ్మం,జనవరి 9 :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## - డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 9 :** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.



# జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 9:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడిం చారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో దశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టను న్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్జడెట్‌ను సమర్పించ నున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడింది. దీంతో ఆదివారమై ఆ బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో కాకి ఈక పడ్డ ఏదో జరిగిందని వైరల్ చేస్తూ అవాస్తవాలను ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు. పులివెందులలో సొంత బాబాయ్ వైఎస్ వివేకను ని చంపినా అది వార్తకాదని, పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకోవడం సహజమని, దానిని కూడా పెద్ద వార్త చేస్తున్నారని అన్నారు.సంక్రాంతి పండుగ అంటే కేవలం కోళ్ల పందెలు, జూదాలకు మాత్రమే కాకుండా ప్రేమను పంచాలని సూచించారు. తెలంగాణలో ఉన్న సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి ఆంధ్రా ప్రాంతా ప్రజల ప్రేమను పంచాలని అన్నారు. ఐక్యమత్యంగా ఉంటే అభివృద్ధి సాధించవచ్చన్న ఉద్దేశంతో టీడీపీతో కూటమిగా ఏర్పడడం వల్ల రాష్ట్రానికి ఎంతగానో మేలు జరుగుతుందని అన్నారు. అందరిని కలపడం కష్టమని అటువంటిది తాను గల్లి నుంచి ఢిల్లీ వరకు అందరినీ ఏకం చేసి విజయం సాధించానని అన్నారు.అభివృద్ధి లక్ష్యం నెరవేరే వరకు కూటమితో కలిసి ఉంటామని, అందులో సందేహం అవసరం లేదని వెల్లడించారు. వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లయితే తాను ఎందుకు రాజకీయాల్లోకి వస్తానని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పదిరోజుల్లో 7.83 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారని, హుండీకి రూ.41.14 కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు.శుక్రవారం రికార్డు స్థాయిలో 83 వేల మంది స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందజేశామని , భక్తుల రద్దీని ఏఐ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరిపామని పేర్కొన్నారు. సామాన్య భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు అవసరమైన వసతి గదుల కేటాయింపు చేశామని అన్నారు.ఉద్యావనం విభాగం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో రంగనాయక ఆలయ సెట్ భక్తులకు విశేషంగా ఆకట్టుకుందని తెలిపారు. ఇందుకు అవసరమైన 50 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, 4 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో డెకోరేషన్ చేశామన్నారు. కల్యాణ కట్టలో 2.06 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారని చైర్మన్ వివరించారు.

# సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు. నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు.

# సంస్కృతికి ప్రతిబింబాలు రంగవల్లులు

● ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ధరావత్ విమల



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 9:** సంస్కృతికి ప్రతిబింబాలు సత్తా వర్ణాల రంగవల్లులు అని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ధరావత్ విమల అన్నారు. ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు, వర్తమాన అంశాలను మేళవించి చక్కని చుక్కల ముగ్గులను విద్యార్థులు ఆవిష్కరించారు. డాక్టర్ మౌనిక, చిరంజీవి దంపతుల సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాలకు ఉపయోగపడే విధంగా నోటీస్ బోర్డు, చార్ట్స్ అందించారు. అనంతరం స్కావెంజర్లకు బ్లౌజులు వితరణ చేశారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ .... రంగురంగుల ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత నైపుణ్యాలు వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహద పడతాయన్నారు. సంక్రాంతి పండుగ కు పతంగులు, ముగ్గులు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు అందాన్ని తెస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బి. శైలజ, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సబిత, మాధవి, విజయ, ప్రియాంక, మణెమ్మ, శ్రీలత, మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్ సాహసం ప్రశంసనీయం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 9:** సెక్యూరిటీ గార్డ్ సాహసం ప్రశంసనీయమని బీఎస్పీ రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్ కొనియాడారు. శుక్రవారం జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్ కొమ్ము శరత్ కుమార్ ను శాలువాతో ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని జి జి హెచ్ హాస్పిటల్ లో గురువారం బీహార్ కు చెందిన సైకో హాస్పిటల్ లోకి చొరబడి హాస్పిటల్ సిబ్బందినీ, రోగులను కత్తులతో బెదిరించి దాడి చేయబోగా అక్కడ అనేక మంది ఉన్నా అందరి భయపడి పారిపోతే ధైర్యంతో అతన్ని అడ్డుకుని, చేతిలో కత్తి, కత్తెర వున్నా సరే డ్యూటీయే కర్తవ్యంగా ప్రాణాలకు తెగించి సైకో ను అడ్డుకుని, అదుపు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. శరత్ ధైర్యం తో సైకో ను అడ్డుకోతే అనేక మంది పై కత్తి తో దాడికి పాల్పడే ప్రమాదం ఉండేది ఆయన అన్నారు. ఈ పెనుగులాటలతో శరత్ పై సైకో దాడి పాల్పడగా స్వల్ప గాయం అయ్యింది అనీ అయినా సరే శరత్ తన వృత్తి నీ మర్చిపోలేదు అని ఇది అందరికీ సాధ్యం అయ్యే పని కాదు అని అతన్ని ధైర్యాన్ని మెచ్చుకొని, GGH లో తనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాబా, శరత్, మనోజ్, అశోక్, బిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# నర్సప్పగూడలో నీటి కష్టాలకు చెక్...

- ప్రజల దాహార్తిని తీర్చిన సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 09:** నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ శాశ్వత పరిష్కారం చూపారు. గత నెల 30న గ్రామంలో బోర్‌వెల్ తవ్వించగా, అందులో సమృద్ధిగా నీరు రావడంతో శుక్రవారం నాడు బోరు మోటర్‌ను ఏర్పాటు చేసి సర్పంచ్ స్వయంగా టెంకాయ కొట్టి మోటార్‌ను ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ నీటి సరఫరా అందించే దిశగా చర్యలు చేపట్టామని సర్పంచ్ తెలిపారు. ఎన్నికై కేవలం 20 రోజులు కూడా గడవకముందే గ్రామంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు చేయలేని పనులను విద్యావంతురాలైన రాజేశ్వరి శ్రీనివాస్ తక్కువ సమయంలోనే సాధించి చూపారని కొనియాడుతున్నారు. రానున్న రోజుల్లో నర్సప్పగూడను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని విశ్వాసం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు, తమ దాహార్తిని తీర్చిన సర్పంచ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడు నెంబర్ సత్యమయ్య, మల్లయ్య, కిష్టయ్య, లింగం, సిద్ధులు, శేఖర్, వెంకటేష్, మల్లేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాద బాధితుడికి 'లిటిల్ సోల్జర్స్' చేయూత



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి9:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి నకిరేకల్‌కు చెందిన 'లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్' సభ్యులు అండగా నిలిచారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన బదే వెంకటేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయమవ్వడంతో హైదరాబాద్ నిజంపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో శస్త్రచికిత్సకు అవసరమైన నిధుల కోసం ఆ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి బాధితుడి తల్లికి రూ.20వేల 200 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలన్న ఉద్దేశంతోనే ఈ సాయం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్,రమావత్,సక్రు,టిక్యా తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

● మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ,
మండల తాసిల్దార్ వేముల రాజకుమార్



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పెద్ద కోర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ మండల తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ అదేవిధంగా మండల అభివృద్ధి అధికారిని లావణ్య, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ అధికారులు తరగతులను పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి ప్రత్యేక తరగతులపై సమీక్ష నిర్వహించారు. మిగతా విద్యార్థులతో మాట్లాడుతూ వారి ప్రగతిని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అందించబడుతున్న మెనూ పరిశీలించారు, వసతులపై పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నుండి వివరాలు సేకరించడం జరిగింది.

# లింగగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరకి సర్వం సిద్ధం

● మేడం రజిత కుమార్(సర్పంచ్)



**తొలిఅక్షరం/చెన్నారావుపేట జనవరి 9:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతరను నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి లింగగిరి గ్రామసర్పంచ్ మేడం రజిత– కుమార్ పత్రికా ప్రకటనలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగగిరి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర ఏర్పాట్లు అంగరంగ వైభవంగా జరుపుటకు పూర్తి ఏర్పాట్లు చేశారని,భక్తులకు సకల సదుపాయాలను కల్పించారని, జాతరను నిర్వహించే తేదీలను ప్రకటించడం జరిగింది. 14వ తారీకు గోదాదేవి రంగనాథ కళ్యాణము, తో మొదలయ్యి,15 ద్వాదశి మకర సంక్రాంతి నాడు మహాజాతర ప్రత్యేక పూజలతో భక్తులకు స్వామి దర్శనం ఇస్తారని. 16వ తారీకు కనుమ రోజున స్వామివారి ఊరేగింపు శోభాయాత్ర కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. అంతే కాకుండాజాతరకిసంబంధించినటువంటి ఏర్పాట్లను పూర్తిగా చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# రెండేళ్ల నిరీక్షణకు తెర... రాజుల కొత్త పెళ్లి చెరువు కట్టకు శంకుస్థాపన!

● అభివృద్ధి ఘట్టం - ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభం ● రాజుల కొత్త పెళ్లి చెరువు కట్ట మరమ్మతులకు ఈరోజు ఉదయం 10.30 గంటలకు ప్రారంభోత్సవం ● ప్రభుత్వంతో పోరాడి కోట్ల నిధులు సాధించిన ఎమ్మెల్యే మురళి నాయక్ ● నెల్లికుదుర్ మండల కేంద్రానికి సాగునీటి భరోసా ● గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా మారనున్న కార్యక్రమం ● అభివృద్ధి దిశగా ముందడుగు - రైతులకు కొత్త ఆశ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 9:** నెల్లికుదుర్ మండల కేంద్రంలోని రాజుల కొత్త పెళ్లి గ్రామంలో గ్రామ ప్రజలు రెండేళ్లుగా ఎదురుచూస్తున్న ఘడియ రానే వచ్చింది. శిథిలావస్థకు చేరిన రాజుల కొత్త పెళ్లి చెరువు కట్ట మరమ్మతు పనులకు రేపు ఘనంగా శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే మురళి నాయక్ స్వయంగా హాజరై చెరువు కట్ట అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. చెరువు కట్ట పాడైపోవడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురైన పరిస్థితుల్లో, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మురళి నాయక్ కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వంతో నిరంతరం పోరాడి కోట్ల రూపాయల నిధులు సాధించి, ఎట్టకేలకు ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈరోజు ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నెల్లికుదుర్ మండల కేంద్రంతో పాటు రాజుల కొత్త పెళ్లి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. చెరువు కట్ట మరమ్మతులు పూర్తయితే సాగునీటి సమస్య తీరడంతో పాటు, గ్రామానికి శాశ్వత భద్రత లభించనుంది. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారమే సంకల్పంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మురళి నాయక్ కృషికి ఈ కార్యక్రమం మరో నిదర్శనంగా నిలవనుంది. రాజుల కొత్త పెళ్లి గ్రామ చరిత్రలో ఈ రోజు ఒక మైలురాయిగా నిలవనుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

## కట్ట అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం



గ్రామ ఉపసర్పంచ్ గణేష్ మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతుల కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృషి చేశారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. చెరువు కట్ట బాగుపడితే రైతులకు సాగునీటి లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాజుల కొత్తపల్లి ఉప సర్పంచ్ గణేష్

## గ్రామ కలలకు జీవం పోసిన ఎమ్మెల్యే మురళి నాయక్



మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "ఏళ్ల నాటి మా కల నేడు నిజమైంది" అని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికై ఎమ్మెల్యే మురళి నాయక్ చేసిన నిరంతర కృషితరం తరాలు పేర్కొన్నారు. గ్రామ సమస్యలపై అసెంబ్లీలో గర్జించి నిధులు సాధించిన పోరాటశీలి మురళి నాయక్ అని ఉన్నారురాజుల కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి

# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

● కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమతా- సతీష్




**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 9:** గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ సరైన వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి, యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ నీ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ అన్నారు అలాగే క్రీడలు శరీరక మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని, పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ టార్చ్ ర్యాలీ నీ నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరి ఒక అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ షన్న, సావీజ డైరెక్టర్ బత్తుల వెంకన్న వార్డు మెంబర్లు, మార్గం వంశీకృష్ణ, అందే అరుణ్ కుమార్, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్,కట్ట నరసింహ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు

- అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్




**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణబీసీ కాలనీ వాస్తవ్యులు చొప్పరి రమేష్ కీ ముఖ్య మంత్రి సహాయం కింద 1,00000 లక్ష రూపాయల చెక్కు అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకులు మహ్మద్ అన్వర్, నెక్కొండ మేజర్ గ్రామ వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్గారు ముద్రబోయిన శ్రీకాంత్, రాసమళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ రేగుల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 9:** హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో సంక్రాంతి ప్రధానమైందని, సంక్రాంతి అనగా నూతన క్రాంతి, పల్లె ప్రజలు ఆనంద ఉత్సవంతో మూడు రోజులు జరుపుకునే తెలుగు పండుగ అని ఎంపీపీ ఎస్ హెచ్ఎం పాక మాధవి అన్నారు. పాఠశాలలో ముగ్గుల వేసి గాలిపటాలు ఎగురవేసి పిల్లలకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేర్పుల కొమరయ్య పాల్గొని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ప్రతి పండగ యొక్క విశిష్టతను తెలుసుకోవాలని అందరు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు. ఉపసర్పంచ్ అనిల్ రెడ్డి , గ్రామ సెక్రెటరీ, గ్రామ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల ఉపాధ్యాయురాలు జ్యోతి, అంగన్వాడి టీచర్లు జయమ్మ ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన భారతి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి రంగవల్లుల సంబరాలు

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి రజిత- సతీష్ కుమార్



**తొలిఅక్షరం/పర్వతగిరి జనవరి 9:** వరంగల్ జిల్లా ప్రతగిరి మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి విద్యాలయం చింత నెక్కొండలో ముందస్తు గా సంక్రాంతి సంబరాలు రంగు రంగుల రంగవల్లులతో సాంస్కృతిక కార్యక్రమాలతో, పాఠశాలోని విద్యార్థిని,విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల తో ముందస్తు రంగవల్లుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, విద్యార్థుల యొక్క ప్రతిభను కనబరుస్తున్న రంగవల్లులకు బహుమతి ప్రధానోత్సవాన్ని విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి రజిత-సతీష్ కుమార్ చే అందించడం జరిగింది.పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు

## త్రిబుల్ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్ఐ కృష్ణయ్య




**తొలి అక్షరం /మాడుగులపల్లి/ జనవరి 9:** ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శుక్రవారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో గల కేజీబీవీ పాఠశాల మరియు కళాశాల యందు ఆర్ ఆర్ ఆర్ కార్యక్రమాన్ని ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత నియమాలు,బాధ్యత బాలవివాహాలు,ఈవిటీజింగ్,సైబర్ నేరాలు చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల గురించి హెల్మెట్ మరియు సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థినిలకు,వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వో వసంత కుమారి, పోలీసు సిబ్బంది,విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు కలిపి సుమారు 300 మంది వరకు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు

### - కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్త టూరు సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:**రామన్నపేట మండలం సర్పంచుల పోరం మండల ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు జనరల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను నిలబెట్టి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకునికి ఉత్త టూరు గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

## స్టేట్ ఫస్ట్ సాధించిన క్రిష్ణవేణి విద్యార్థి శరణ్ తేజ్





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:**కామారెడ్డిలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ విద్యార్థి వి.శరణ్ తేజ్ తన అత్యుత్తమ విజ్ఞాన ప్రదర్శన తో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రీన్ ఎనర్జీ జూనియర్ విభాగంలో శరణ్ తేజ్ చేసిన ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకొని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన శరణ్ తేజ్ ను, గైడ్ టీచర్ పి.మురళి ని కామారెడ్డి ఎమ్మెల్యే కె. వెంకట రమణ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి నేతలు, అధికారులు అభినందించి బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి శరణ్ తేజ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- విద్యార్థుల ముగ్గుల ప్రదర్శన అభినందనీయం: ప్రిన్సిపల్ నరేందర్





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 09:** షాద్‌నగర్ పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా ముగ్గుల ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ముగ్గుల రూపంలో అద్భుతంగా ప్రదర్శించడం అభినందనీయమని ప్రిన్సిపల్ నరేందర్ ప్రశంసించారు. విద్యతో పాటు మన సంస్కృతి-సంప్రదాయాల విలువలను విద్యార్థులకు చేరవేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయని తెలిపారు.విద్యార్థుల సృజనాత్మకత, ఓర్పు, శ్రద్ధ ప్రతి రంగవల్లికలో ప్రతిబింబించాయి. సూర్యుడు, గోబ్బెమ్మలు, నెమలి, పొంగలి కుండలు వంటి సంక్రాంతి ప్రత్యేకతను చాటే చిత్రాలతో పాఠశాల ప్రాంగణం మరింత అందంగా ముస్తాబైంది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ వెనుక ఉన్న చరిత్రను, రైతుల కష్టాన్ని గుర్తు చేసే పండుగగా దీనికున్న ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. పంటలు పండిన సందర్భంగా ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే పండుగగా సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల అవగాహన పెంచడంతో పాటు, భారతీయ సంస్కృతి విలువలను భవిష్యత్ తరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. పాఠ్యాంశాలతో పాటు పండుగల గొప్పతనాన్ని తెలుసుకోవడం ద్వారా పిల్లల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను మరింత ఉత్సాహంగా మలిచారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలను తరచూ నిర్వహిస్తూ విద్యార్థుల్లో సంప్రదాయాలపై మక్కువ పెంపొందించేందుకు కృషి చేస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ఇరవై శాతం సీట్లు ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, జక్కిడి శివ చరణ్ రెడ్డి







**తొలి అక్షరం/ ఏన్కూర్ జనవరి 9:** స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్, ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు ఇవ్వాలని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. భద్రాచలం పర్యటనలో భాగంగా ఏన్కూర్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నిమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో శివచరణ్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తీసుకెళ్లడం జరిగిందని, కానీ సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు ఇచ్చి ప్రోత్సహించాలని ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టి తీసుకెళ్లడం జరిగిందని శివ చరణ్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 300 మంది యూత్ కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నిక కావడం జరిగిందని, ఎనిమిది వందల మంది యూత్ కాంగ్రెస్ లీడర్లు వార్డ్ మెంబర్లా గెలిచారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పార్టీని ముందుకు తీసుకెళుతున్నాయని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని శివ చరణ్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, రేపల్లెవాడ గ్రామ సర్పంచ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు నిమ్మల నరేందర్, పంతగాని నరేష్, సామేలు, ప్రకాష్, సీనియర్ జర్నలిస్టు, గుగులోత్ బావుసింగ్, నాయక్ నరేష్, కిషోర్, రాము, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:** రామన్నపేట పట్టణ కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉప సర్పంచ్ మోటే రమేష్ వార్డు సభ్యులు మోటే మహేష్, బండ కవిత లింగస్వామి, గొరిగే పారిజాత శేఖర్ లను రామన్నపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప గుడి ఆవరణ లో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సిందం లింగయ్య, మిర్యాల మల్లేష్, మోటే మల్లేష్, ఎర్ర అంజయ్య, కడగంచి ఐలయ్య, బర్ల డేవిడ్,గోరిగే కృష్ణ, మల్గా లింగయ్య, మోటే రాములు, శీలం యాదయ్య, గొరిగే సోములు, చిన్నం రమేష్, మోటె బీరప్ప, వల్లూరి ఐలయ్య, మోటె నరసింహ, గొరిగే నర్సింహ, మోటే గోపాల్, బంగారి మొగులయ్య, కొండే వెంకటేష్, మోటే బోలేష్, బె డిద లింగస్వామి, బెడిద మల్లేష్, మిర్యాల బిక్షం, బర్ల స్వామి, మోటె క్రాంతి, తోటకూరి కృష్ణ, చిన్నం వేణు, మోటి అనిల్, మోటే మదన్, మోటే చక్రపాణి, మిరియాల లింగస్వామి, మోడీ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## మోజేష్ సేవలు ప్రశంసనీయం: శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళీనాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 9:** రెవరెండ్ డాక్టర్ పాస్టర్ మోజెష్ సేవ కార్యక్రమాలు ప్రశంసనీయమని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ కొనియాడారు. జిల్లాలోని కేసముద్రం పురపాలక సంఘ పరిధిలోని అమీనాపురంకు చెన్నై పట్టణంలో జన్మించి, క్రైస్తవ ధర్మ సేవలకు తన జీవితాన్ని అంకితం చేసిన రెవరన్ డాక్టర్ పాస్టర్ మోజేష్ మృతదేహానికి శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళీనాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.1988 సంవత్సరంలో అమినాపురంలో క్రీస్తు విజయ సహవాస సంఘంను స్థాపించిన పాస్టర్ మోజేష్, అనేక సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక సేవల ద్వారా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన స్థాపించిన క్రీస్తు విజయ సహవాస సంఘం ద్వారా అనేకమంది ఆధ్యాత్మిక మార్గదర్శనం పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని పాస్టర్ మోజేష్‌కు చివరి వీడ్కోలు పలికారు. ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, =గా కమిషన్ మెంబర్ రావుల మురళి వీరితో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకుంటారా..?

- సర్పంచ్ ఇంటిని ముట్టడించ మంటారా..?
- అని మాల మహానాడు మండల అధ్యక్షుడు జక్కా నాగరాజు డిమాండ్



**తొలి అక్షరం/మాడ్గులపల్లి /జనవరి 9:** మాడుగులపల్లి మండలంలోని గజలాపురం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కుక్కముడి వెంకటయ్య ని విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే ధళిత సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్ ఇంటిని ముట్టడిస్తాం అని మాల మహానాడు మండల అధ్యక్షుడు జక్క నాగరాజు హెచ్చరించారు. తక్షణమే అతన్ని బేషరుతుగా విధుల్లోకి తీసుకోవాలి అని అధికారులను డిమాండ్ చేశారు.లేని యెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతాం అని విలేకర్ల సమావేశం లో గ్రామపంచాయతీ కార్యాలయం నందు వెల్లడించారు.

## ఎస్బిఐ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా లబ్ది

- ఎస్బిఐ నుండి 2 లక్షల ఆర్థిక భరోసా




**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామం వాగ్యనాయక్ తండా లో కొద్ది రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన లావుడ్యా స్వామి నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి కేంద్ర ప్రభుత్వ పథకం రిజిస్టర్ చేసుకొని ఉండడం జరిగింది.కాబట్టి లావుడ్య స్వామి నామినీ మృతుడి భార్య లావుడ్యా సునీత కి 2 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగింది అని తెలియజేశారు. దీనికి సునీత హర్షం వ్యక్తం చేస్తూ ఈ యొక్క ఆర్థిక భరోసాని వారి పిల్లల చదువులకు ఉప యోగించుకుంటామని ఈ సందర్భంగా నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య కి నెక్కొండ మండల సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మహేష్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య మాట్లాతూ ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమానికి నెక్కొండ మండల ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుర్రప్పగూడెం గ్రామంలో జీపీల్ - 111 జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

- ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ జనవరి 9:** మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామంలో జీపీల్ - 111 జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతీ క్రీడలో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. క్రీడాకారులంతా క్రీడల్లో పరిణితి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఆసక్తి, ప్రతిభ ఉన్నా సాధనకు అవకాశం లేకపోవడంతో ఎంతో మంది క్రీడాకారులు మరుగునపడిపోతున్నారని దృష్టి సారించి ప్రతి పల్లెలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కేసీఆర్ సర్కార్ గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మంగా శ్రీకారం చుట్టిందని అన్నారు. యువత తెలంగాణ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం క్రీడాకారులతో కలిసి బౌలింగ్, బ్యాటింగ్ చేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మిర్యాల మధుసూదన్, మారుతీ వెంకటరెడ్డి, కర్ర ఇంద్రా రెడ్డి, మోహన్ దాస్, డి.నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదు

**● ప్రత్యేక అధికారులందరూ యూరియా పంపిణీ, వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలి ● కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, యూరియా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన (జిల్లా ఇంచార్జ్ కలెక్టర్) లెనిన్ వత్సల్ టోప్పో**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 9:** యూరియా కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కురవి మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (18) మండలాలకు సంబంధించి ప్రత్యేక అధికారులు, వారి మండల పరిధిలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ పాఠశాలలను, ( కేజీ బీవీ), యూరియా పంపిణీ కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తనిఖీ చేయాలని ఆదేశించారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ కురవి మండల కేంద్రం, నేరెడ గ్రామంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనాలు అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇతర ఆహార పథర్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయ ంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాదాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షంచాలని జరిపించాలని విద్యార్థులను ఆత్మవిశ్వాసం






తో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్య అవగాహన చేయాలని తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని అన్నారు. శుక్రవారం ఆయన కురవి మండలంలోని సందర్శించి పరిశీలిం





చారు. రైతులు భయాందోళనతో అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరం మేరకే వినియోగించుకోవాలని సూచించారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మారెటింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీవో వీరబాబు సంబంధిత సిబ్బంది ఉన్నారు. మహబూబాబాద్ మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, శనిగపురం యూరియా పంపిణీ కేంద్రం, కేజీబీవీ, నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి. మరియాన్న,బయ్యారం మండలం ప్రత్యేక అధికారి అజ్మీర శ్రీనివాసరావు, యూరియా పంపిణీ, కేజీబీవీ పాఠశాల సందర్శించారు.

# ఖాకీలో కరుణామయుడు.. బాధ్యతలో 'సత్యానందం': సొంత నిధులతో రోడ్డు బాగుచేసిన ట్రాఫిక్ ఎస్ఐ!

**ప్రజా క్షమమే పరమావధిగా నిజాంపేట్ రోడ్లపై శ్రమదానం చేసిన రక్షక భటుడు**

**'చిన్నారుల చేతికి స్టీరింగ్ వద్దు'.. తల్లిదండ్రులకు ఎస్ఐ సత్యానందం కీలక విజ్ఞప్తి**

**సంక్రాంతి వేళ చైనా మాంజా వాడితే జైలుకే: మృత్యుపాశంపై గట్టి నిఘా**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 9:** నిజాంపేట్ – బాచుపల్లి: అతనో పోలీస్ అధికారి.. శాంతిభద్రతలు కాపాడటం ఆయన విధి. కానీ, ఆ విధిని దాటి సామాజిక బాధ్యతలోనూ 'నేనున్నాను' అంటూ ముందుకొచ్చారు బాచుపల్లి ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం. నిజాంపేట్ రహదారిపై నరకప్రాయంగా మారిన గుంతలను చూసి చలించిన ఆయన, వ్యవస్థల కోసం ఎదురుచూడకుండా తన పెద్ద మనసును చాటుకున్నారు. **వ్యవస్థల కోసం ఆగలేదు.. స్వయంగా రంగంలోకి దిగారు!** గత కొద్దికాలంగా నిజాంపేట్ సమీపంలో వాహనదారులు ట్రాఫిక్ నరకాన్ని చూస్తున్నారు. దీనికి ప్రధాన కారణం రోడ్డుపై వెలిసిన భారీ గుంతలేనని గుర్తించిన ఎస్ఐ సత్యానందం, తన సొంత జీతపు నిధులతో మెటీరియల్‌ను తెప్పించి, సిబ్బందితో కలిసి రోడ్డు



గుంతలను పూడ్చారు. ఒక పోలీస్ అధికారి స్వయంగా రోడ్డుపై నిలబడి గుంతలు పూడ్చడం చూసి అటుగా వెళ్లే వాహనదారులు ఆశ్చర్యపోతూ, ఆయన అంకితభావానికి సెల్యూట్ చేస్తున్నారు. **మైనర్ల డ్రైవింగ్ ప్రాణాంతకం..** రోడ్డు భద్రత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతని సత్యానందం గారు గుర్తు చేశారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. **సంక్రాంతి సంబరాల్లో 'చైనా మాంజా' మృత్యువు కాకూడదు..** పండుగ పూట విషాదాలు చోటు చేసుకోకూడదనే ఉద్దేశంతో చైనా మాంజా వినియోగంపై ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గాలిలో ఎగిరే చైనా మాంజా వాహనదారుల మెడకు చుట్టుకుని ప్రాణాలు తీసే ప్రమాదం ఉందని, అటువంటి మాంజాను అమ్మడం, వాడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. పర్యావరణానికి, పక్షలకు మరియు మనుషులకు హాని కలిగించే మాంజాను విడిచిపెట్టి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.




# రాష్ట్రానికే 'నైనాల' దిక్సూచి: మేస్త్రీల సన్మానంతో కొత్త చరిత్రకు నాంది!

**నైనాల మట్టిలో విరిసిన మానవత్వం.. వృత్తి నేర్పిన మేస్త్రీల పాదాలకు 'గురు సత్కారం'!**

**దళారుల చెరలో చిక్కుకోవద్దు.. కార్మికుడే మా శాఖకు 'రాజు': జిల్లా అధికారి ఓ. రమేష్**

**అమర కార్మికుల కుటుంబాలకు అండగా.. రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచిన అరుదైన వేడుక!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 9:** సాధారణంగా విద్య నేర్పిన గురువులను పూజిస్తాం.. కానీ, బతుకు దెరువు కోసం వృత్తిని నేర్పిన 'చేతి గురువుల'ను దైవ సమానులుగా భావించి, వారి పాదాలకు నీరాజనం పట్టిన అద్భుత ఘట్టం నైనాల గడ్డపై ఆవిష్కృతమైంది. ఇటుకపై ఇటుక పేర్చి ఇళ్లను నిర్మించే భవన నిర్మాణ కార్మికులు, తమను మేస్త్రీలుగా తీర్చిదిద్దిన పాతతరం మేస్త్రీలను, విశ్రాంత కార్మికులను సన్మానించుకున్న తీరు ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేసింది. నెల్లికుదురు మండలంలోని నైనాల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్వహించిన ఈ 'గురు వందనం' కార్యక్రమం కేవలం ఒక వేడుకలా కాకుండా, ఒక మహోత్సవంలా సాగింది. **మధ్యవర్తుల మాయలో పడొద్దు:** జిల్లా కార్మిక అధికారి స్పష్టత ఈ విశిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్మిక శాఖ అధికారి ఓ. రమేష్ గారు మాట్లాడుతూ విప్లవాత్మకమైన సందేశాన్ని ఇచ్చారు. "కార్మిక



శాఖలో ఇకపై దళారుల రాజ్యానికి కాలం చెల్లింది. కార్మికుడి కష్టార్జితంలో పైసా కూడా దళారుల పాలు కాకూడదు. లేబర్ కార్డులు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దు. మీకోసం మా కార్యాలయ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. నేరుగా రండి.. న్యాయం పొందండి" అని ఆయన పిలుపునిచ్చారు. **కన్నీళ్లు తుడిచి.. గౌరవాన్ని పంచి..** కేవలం పనిచేసే వారినే కాకుండా, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర కార్మికుల కుటుంబాలను వేదికపైకి పిలిచి గౌరవించడం ఈ కార్యక్రమానికే హైలైట్‌గా నిలిచింది. వారి కళ్లలో ఆనందాన్ని చూసిన అతిథులు నిర్వాహకులను ప్రశంసల్లో ముంచెత్తారు. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు మాట్లాడుతూ, "గురువును గౌరవించే సంస్కృతి ఎక్కడైతే ఉంటుందో, అక్కడ ఆ వృత్తి వర్ధిల్లుతుంది. నైనాల కార్మికులు చూపెట్టిన ఈ బాట రాష్ట్రమంతటా విస్తరించాలి" అని ఆకాంక్షంచారు. **శ్రమశక్తికి జేజేలు:** గ్రామ శాఖ అధ్యక్షుడు రామరాజు సమ్మయ్య నేతృత్వంలో జరిగిన ఈ సభలో తొర్రూర్ డివిజన్ అధికారి రవి, సర్పంచ్ యాసం సంధ్య రమేష్, ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, మండల నాయకులు దుబ్బాక వెంకన్న, దండంపెల్లి వెంకట సాయిలు తమ సందేశాలతో కార్మికుల్లో స్ఫూర్తిని నింపారు. గ్రామ కార్యదర్శి అల్లం వీరయ్య, నాయకులు ఆవుల సాయిమల్లు, మాదారపు అశోక్, నారబోయిన గుట్టయ్య, భాస్కర్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించిన ఈ వేడుకలో, సీనియర్ మేస్త్రీల అనుభవాలు, యువ కార్మికుల ఉత్సాహం కలిసి నైనాల గ్రామాన్ని ఒక పెద్ద కుటుంబంలా మార్చేశారు.



## ఉద్యమకారుల దీక్షను విజయవంతం చేద్దాం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:** ఉమ్మడి నల్గొండ ప్రాంత మలిదశ,తోలిదశ తెలంగాణ ఉద్యమకారులు దీక్ష కార్యక్రమానికి నల్గొండ జిల్లాలో ఉన్న ఉద్యమకరులు 9 గంటలకు హాజరుకాగలరు. మన నినాదం ప్రభుత్వానికి తేలిసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. జై తెలంగాణ.. జైజై తెలంగాణ షేక్ చాంద్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ తెలంగాణ రాష్ట్రంపత్రికా ప్రకటనలో తెలిపినారు

## ఇరుముడి మహోత్సవంలో అన్నప్రసాదం చేసిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాల నగరం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవములోఅయ్యప్ప స్వాములకు, భక్తులకు, సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వారి కుటుంబ సభ్యులు. అన్నదానం చేశారు. యువనాయకులు సింగణబోయిన గణేష్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐకి సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందినజీడిముడ్ల శోభ కొండల్ నూతనంగా వార్డు మెంబెర్ గా ఎన్నిక అయినా సందర్భంగా చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ ని శాలువా తో సన్మానించి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## అన్నారం గ్రామంలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** అన్నారం గ్రామంలో వారం రోజులుగా సాగిన ఎన్.ఎస్.ఎస్. శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు నేడు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభాధ్యక్షత వహించిన షాద్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. కమల మాట్లాడుతూ సామాజిక సేవపై అవగాహన పెంచేందుకే ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులకు షెల్టర్ ఏర్పాటు చేసి, వారి సేవా కార్యక్రమాలకు తోడుగా నిలిచిన గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథి ప్రణయ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులు చేసిన శ్రమదానం, సేవా కార్యక్రమాలను కొనియాడి, వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. రవి ప్రసాద్, అధ్యాపకులు డా.జయ కాగడ, బి.యాదగిరి, డా.సందీప్, ఫిసికల్ డైరెక్టర్ డా.ఎస్.నాదిరా బేగం, సర్పంచ్ సి.లావణ్య, ఉప సర్పంచ్ శివ శంకర్, గ్రామ పెద్దలు రఘు గౌడ్ బృందం, వార్డ్ మెంబర్లు, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ పుస్తకాలు

● లైబ్రరీ గ్రంథల పంపిణీ,ఆరోగ్యం,ప్రేరణపై అవగాహన కార్యక్రమం




**తొలి అక్షరం/గూడూరు జనవరి 9:** వరంగల్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఏన్.ఎఫ్.హెచ్.సి ఫౌండేషన్ కలాం మిషన్ విద్య--విజ్ఞాన్ సేవా కార్యక్రమంలో భాగంగా,గూడూరు మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షకు ఉపయోగపడే పుస్తకాలు,ఇంగ్లీష్ డిక్షనరీలు,లైబ్రరీ పుస్తకాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.హెచ్.సిఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు.డా. బి.శంకర్ ఎం.డి. జనరల్ ఫిజిషియన్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ విద్య,విజ్ఞానం,ఆరోగ్యం యువత అభివృద్ధి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడుతోందని తెలిపారు.విద్యార్థ్ లు కారణాలు చెప్పుకుంటూ చదవడం .ఆగిపోకుండా,స్పష్టమైన లక్ష్యంతో నిరంతర కృషి చేయాలని సూచించారు.అనంతరం ఫౌండేషన్ సేవా సైనిక్ డా వి.పవన్ మాట్లాడుతూ ఆరోగ్యం,ఆలోచనా విధానం,వ్యక్తి గత అభివృద్ధిపై ఎప్పుడూ దృష్టి పెట్టాలని అన్నారు.అంతే కాకుండా ఆరోగ్యంగా జీవించేందుకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,మంచి జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు అందించారు.ఫౌండేషన్ సేవలు మార్గదర్శకత్వం కోసం 7892782387 వాట్సాప్ నంబర్‌ను సంప్రదించాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.సారంగపాణి మాట్లాడుతూ.పేద, ప్రతిభావంతులైన విద్యార్థులు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు ఈ కార్యక్రమం ద్వారా అందించిన పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శాస్త్రవేత్త మోహన్ ఆలోచనాశక్తి, బృందం సేవాభావానికి నిదర్శనం,అని ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి. సారంగపాణి,స్టాఫ్ సెక్రటరీ లాలు, ఎక్సమినేషన్ బ్రాంచ్ లాలు,సీని యర్ టీచర్ శ్యామల,పూల్సింగ్, పాఠశాల ఉపాధ్యాయుల, ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

● విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు

ప్రదర్శన అభినందించిన ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా






**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 09:** షాద్‌నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగురంగుల రంగవల్లికలు, ముగ్గులు చక్కగా రూపొందించి అలరించారు. ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా పండుగ ప్రాముఖ్యతను వివరించారు. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే రోజు మకరసంక్రాంతిగా పిలుస్తారని, ఇది మూడు రోజుల పండుగ అని తెలిపారు. రంగోలి ద్వారా ఖగోళ శాస్త్రాన్ని వివరిస్తూ---రాళ్ళు రప్పలు లేని నేల మేఘరహిత ఆకాశానికి, చుక్కలు నక్షత్రాలకు, ముగ్గులో గడ్డకట్టిన చుక్క సూర్యుడికి సంకేతాలని చెప్పారు.రంగోలి పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 25000 నోట్ బుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు మేము కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన నాగిళ్ల భవాని ప్రసాద్ మరియు ఫరూక్నగర్ మండలాధ్యక్షులు మరియు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ కో- కన్వీనర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త మరియు యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్, మండల కోశాధికారి యశ్వంత్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి మిట్ట రమేష్, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల హరివిల్లు!

అచ్చతెలుగుదనానికి అద్దం పట్టిన చిన్నారుల వేషధారణలు.. పల్లెను తలపించిన ప్రాంగణం!

సంస్కృతిని కాపాడుకోవడమే నిజమైన పండుగ: ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి!


హరిదాసులు, సోదమ్మల సందడితో మార్మోగిన విజ్ఞాన్ హై స్కూల్!



**తొలి అక్షరం/ఇనుగుర్తి, జనవరి 9:** గ్రామీణ జీవన సౌందర్యానికి, తెలుగు వారి వ్యవసాయ సంస్కృతికి సంక్రాంతి పండుగ అసలైన ప్రతీక అని ఇనుగుర్తి విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముందస్తు వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థుల కేరింతలు, సంప్రదాయ వేషధారణలతో పాఠశాల ప్రాంగణం ఒక చిన్నారి పల్లెటూరిని తలపించింది.**కళ్ళకు కట్టిన పల్లె జీవనం:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు హరిదాసు, సోదమ్మ, రైతు మరియు గృహిణి వేషధారణలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. నెత్తిన అక్షయపాత్రతో హరిదాసులు, బుట్టలో భవిష్యత్తును మోసుకొచ్చే సోదమ్మలు, నాగలి పట్టిన అన్నదాతలు.. ఇలా ప్రతి విద్యార్థి తెలుగు సంస్కృతికి ప్రతిబింబంలా నిలిచారు. వారి నటన, ఆహార్యం అతిథుల మనసు గెలుచుకున్నాయి.**సంప్రదాయమే విద్యకు ఊపిరి:** ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ.. "సంక్రాంతి అనేది రైతులతో, ప్రకృతితో విడదీయరాని బంధం కలిగిన పండుగ. నేటి తరం పిల్లలకు మన ఆచార వ్యవహారాలను, గ్రామీణ జీవన విధానాన్ని పరిచయం చేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, సామాజిక విలువలను నేర్పిస్తాయి" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పండుగలను విద్యాపరమైన కార్యక్రమాలతో అనుసంధానిస్తూ నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు.**ఘనంగా ఉపాధ్యాయ బృంద సందడి:** ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్, తోట అనిత, మద్దెల నీరజ, బోళ్ల సుజాత, కారం పూరి అనూష, పింగిళి రమ, భూక్యా కుసుమ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దారు. పాఠశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ సంబరాలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ముగింపులో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# వివేకానంద పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన






**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 9:**స్థానిక మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రఖ్యాత ప్రసిద్ధ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ ద్వారా అద్భుతమైన ఇంద్రజాల ప్రదర్శన (మ్యాజిక్ షో) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకునే విధంగా ఆనందోత్సాహాలతో ముంచెత్తారు.వివిధ రకాల ఇంద్రజాలాలతో పిల్లలు ఆశ్చర్యానికి గురై ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామకృష్ణ పిల్లల్లో మొబైల్ ఫోన్ వాడకం అధికం కావడం వల్ల చదువుపై శ్రద్ధ తగ్గుతున్న విషయాన్ని, సమర్థవంతంగా చదువుతూ మంచి మార్కులు సాధించే చిట్కాలను కూడా ప్రేరణాత్మక ప్రసంగంగా వివరించారు.ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తిస్తాయని, ఆనందోత్సాహంతో మునిగిపోయిన విద్యార్థులు చదువుపట్ల మరింత శ్రద్ధ చూపగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అస్మా, నాగరాజు, సునీత, శాంతి, సుధారాణి, సరిత, అనిత, రాజేశ్వరి, ముత్యాల, సాయి, విద్యాసాగర్, పారిజాత, మమత, సింధు, మమత తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను అమ్మి పాలన కొనసాగిస్తున్న చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం,.

వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి....

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్లసుదర్శన్ డిమాండ్....



**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 09:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గారంటీలను నామమాత్రంగా ప్రకటించి, వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం తీసుకువెళ్లి సంచుల పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ గారి ఫోటో ముదిరించి పంచుతుంది. అదే మన తెలంగాణ రాష్ట్రానికి చెందినా వ్యక్తి ప్రధానమంత్రిగా చేసిన శ్రీ పీవీ నరసింహారావు గారి ఫోటో ముద్రించడానికి మాత్రం కాంగ్రెస్ పార్టీకి మనసొప్పలేదు. కానీ """గాంధీ వారసులమని నకిలీ గాంధీలుగా చలామణి అవుతున్న కుటుంబానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని మరింత ప్రతిష్టంగా బాధ్యతాయుతంగా నిర్వహించడం కోసం. వ్యక్తుల పేర్లు కాకుండా వికసిత్ భారత్ లక్ష్యంగా "" జీ రాం జీ " అని పేరు మార్చడం జరిగింది. దీనిపైన కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిరసన తెలియజేయడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. జి రామ్ జి పథకం ద్వారా ప్రజలకు 125 రోజులు పని దినాలు పెంచుతూ, నాణ్యమైన పనిని కల్పిస్తూ, పనిరోజులు లేని యెడల వారికి ఉపాధి భృతి నీ , కల్పించడం, రైతులకు వ్యవసాయ పనుల సమయంలో పనులు నిలిపివేయడం, భవన నిర్మాణ పనులలో ఉపాధి కార్మికులను ఉపయోగించుకోవడం ఈ రకంగా అనేక రకాలుగా ప్రజలకు మేలు చేయడం కోసం ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది . కానీ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజల పైన కపట ప్రేమ ప్రదర్శిస్తూ , ఇచ్చిన హామీలను నెరవేర్చక, ప్రజలను దారి మళ్ళించడం కోసం ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడుతుందని వారు ఎద్దేవా చేశారు .

# ముగ్గులతో ముస్తాబైన శ్రీ కాకతీయ హైస్కూల్

● విద్యార్థులు రంగురంగుల ముగ్గులు చిత్రపటాలు ప్రదర్శన అభినందించిన ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఉన్న శ్రీ కాకతీయ హై స్కూల్ సంక్రాంతి వేడుకలను కొలహాలంగా రంగుల ముగ్గులతో అద్భుతంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు (పేరెంట్స్), ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. స్కూల్ మైదానం మొత్తం రంగురంగుల సంక్రాంతి ముగ్గులు, హ్యాపీ న్యూ ఇయర్ డిజైన్లు, అందమైన గొబ్బేమ్మలుతో నిండిపోయింది. ఈ ముగ్గులు చూస్తేనే సంస్కృతి సంప్రదాయాలకు స్ఫూర్తినిచ్చింది .తర్వాత డ్రాయింగ్ పోటీలు కూడా ఘనంగా జరిగాయి. ఇందులో విద్యార్థులు, పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం అందరూ రాణించారు. సాంప్రదాయ సంస్కృతిని, సృజనాత్మకతను ప్రోత్సహించే ఈ కార్యక్రమం అందరికీ గొప్ప ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది.ఇలాంటి ఈవెంట్లు పిల్లలకు సంప్రదాయాలు, కళలు నేర్పడమే కాకుండా కుటుంబ సభ్యుల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తాయి. శ్రీ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి కి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వలిగొండ గాయత్రి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు





**తొలి అక్షరం :వలిగొండ, జనవరి, 09:** వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్లో, ముగ్గుల పోటీలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల కుటుంబ సభ్యులతో, రంగుల పోటీలు నిర్వహించడం జరిగింది, ఉత్తమమైన ముగ్గుల పోటీలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, పాఠశాల ప్రిన్సిపల్, మరియు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ బీసీ జనసేన మున్సిపాలిటీలో నూతన కమిటీలు

## - 15వ వార్డు ఉపాధ్యక్షురాలుగా సింధూర నియామకం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ 15వ వార్డు ఉపాధ్యక్షురాలు సింధూర ఆధ్వర్యంలో ఈరోజు షాద్ నగర్ టౌన్ 15వ వార్డులో వార్డు కమిటీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు కత్తి శేకరప్ప రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి స్రవంతిరాజ్ అధ్యక్షురాలు చాకలి సత్యమ్మ,ఉపాధ్యక్షురాలు కంచర్ల సునీత,కార్యదర్శి అరుణ,గొల్ల వీరభద్ర, రేఖసహాయక,కారపిట్టల కవిత నూతనంగా ఎన్నుకోబడిన సభ్యురాలకు నియమ పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బీసీ జనసేన నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్యాలెండర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. హాస్పిటల్ యజమానాన్ని ఉన్నత, నాణ్యమైన చికిత్స ఇవ్వాలని పలు సలహాలు, సూచనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యూరోలాజిస్ట్ డాక్టర్ లక్ష్మ ప్రత్యూష, ఫిజియోథెరపీ డాక్టర్ సాయి కృష్ణ , మనేజింగ్ డైరెక్టర్ బి. నవీన్, కె నందు, హాస్పిటల్ బృందం నర్సింలు, మణికంఠ, శ్రీధర్, శ్రీను, ప్రవీణ్, సురేష్, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ముందే వచ్చిన ముగ్గుల సంక్రాంతి

**- ప్రధానోపాధ్యాయులు జుబేదా బేగం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు**







**తొలి అక్షరం/మాదుగులపల్లి/జనవరి 9:** మాదుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జుబేదా బేగం ఆధ్వర్యంలో. ముందే సంక్రాంతి పండుగ పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని రంగురంగు ముగ్గులతో అలరించారు. చాప్టర్స్ పై అందమైన బొమ్మలతో,నింగిలో విరిసే హరివిల్లతో,రంగురంగుల ముగ్గులతో ప్రాంగణం కళకళలాడింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి యువ నాయకుల ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 9 :** కొత్త పంట చేతి కంది రైతులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చేది సంక్రాంతి పండగ అని ప్రైమరీ స్కూల్ హెడ్ మస్టర్ బీమా నాయక్ అన్నారు. మండలంలోని అవుతపురం గ్రామంలో నేడు గ్రామ బిజెపి యువ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాలలో భోగి, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ వంటి ఆటలు ఆడించి తదుపరి భోగిమంటలు వేసి సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించి బిజెపి యువ నాయకులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బిజెపి యువ నాయకులు బత్తోజు సాయి ప్రసన్న చారి, దగ్గుల హరీష్, యాకేష్, బొమ్మెర బోయిన రాజు ,రాసాల రంజిత్ ,రుద్రారపు రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, రజిత, అంగన్వాడీ టీచర్లు సంధ్య ,మంజుల పాల్గొనడం జరిగింది.



## బిజెపి షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో సీఎస్కే లో నూతన ఓటర్ నమోదు ప్రక్రియ

- పదో వార్డ్ ప్రజల నుంచి విశేష స్పందన
- పది రోజుల నుంచి నమోదు ప్రక్రియ
- నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన భూషణ్ పటేల్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో గత పది రోజుల నుంచి స్థానిక సీఎస్కే వెంచర్లో ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. గత పది రోజుల నుంచి ఈ కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందని, స్థానిక ప్రజలతో పాటు పదో వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఏదో ఒక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టే భూషణ్ పటేల్ ఓటర్ల నమోదు ప్రక్రియ కూడా నాలుగు కంప్యూటర్లు పెట్టి సిబ్బందిని నియమించి తన సొంత ఖర్చులతో ఉచితంగా ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం నిజంగా అభినందనీయమని కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ దిడ్డి గోపాల్ నారాయణ్ అభినందించారు. ఓటర్ల అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకూడదనే సదుద్దేశంతోనే తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని భూషణ్ పటేల్ తెలిపారు. రాజకీయంలో ఎలాంటి స్వలాభపేక్ష ఆశించకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్న భూషణ్ పటేల్ లాంటి నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందని గోపాల్ నారాయణ అభిప్రాయపడ్డారు.

## బహుజన సమాజ్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/వలిగొండ, జనవరి, 09:** మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర15వ తేదీన బావి భారత ప్రధాని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షరాలు మన అక్క మాయావతి గారి జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు భువనగిరి లో బహిరంగ సభ నిర్వహించేందుకు వాలు పోస్టర్ ని విడుదల చేయడం జరిగింది ఈ సభ కి బిఎస్పి మండల నాయకులు సెక్టార్ బూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాలుగోన్ని సభ ని విజయవంతం చేయాలి అన్ని తెలియజేస్తూ భువనగిరి అంటే ఉద్యమాలకు పురుడుపోసిన గడ్డ కనుక మరో ఉద్యమానికి ఊపిరిలూదాలని తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమం లో వలిగొండ మండల ఉపాధ్యక్షులు చేగురి అజయ్ మండల కార్యదర్శి ఏడవల్లి చందు పార్టీ సీనియర్ నాయకులు మాస్క నరసింహ గారు మరియు యువ నాయకులు మోహన్ తదితరులు పాలుగోన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెరువు ముందు తండా సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం

**- చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్.**









**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో గ్రామ వార్డు నెంబర్లు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్ మరియు వార్డు మెంబర్లు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సెయింట్ థెరిస్సా హై స్కూల్లో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి రంగవల్లుల కార్యక్రమం

- ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి







**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణంలో విద్యార్థిని విద్యార్థులచే రంగవల్లుల ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమత– యాకుబ్ రెడ్డి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు విద్యా,బుద్ధులతో పాటు,సాంస్కృతిక కార్యక్రమాలలో ఆక్టివిటీస్ లో కూడా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థలు సెయింట్ థెరిస్సా హై స్కూల్. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్, ముత్తినేని రమేష్, ఊడుగుల శ్రీకాంత్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగన్నగూడ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

- పాల్గొన్న (పి ఎ సీ ఎస్) చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** కొందుర్గు మండలం గంగన్నగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు.. ముగ్గుల పోటీలు , వేషధారణ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథులుగా (పి ఎ సీ ఎస్) చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి , సర్పంచ్ విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం చిట్టెం దామోదర్ రెడ్డి మాట్లాడుతూరాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ప్రధానోపాధ్యయురాలు శిరీష అధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరము అని అన్నారు. రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన సిరులు, పసిడి భాగ్యాలు ఇండ్లకు చేరే సమయం అందరూ సంతోషంగా జరుపుకొనే పండగ సంక్రాంతి అని అన్నారు.అదే విధంగా పాఠశాలకు కావలసిన సదుపాయాలు అందిస్తామని అన్నారు. సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూగంగన్నగూడ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరము అని అన్నారు.తెలుగు వారికి సంక్రాంతి పండుగ ఎంతో ప్రవీణ్యమని అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక పండగ సంక్రాంతి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరము అన్నారు. సిరిసంపదలకు, నిలువెత్తు పండగ సంక్రాంతి అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పడం చాలా సంతోషకరము అని అన్నారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె హనుమంత్, చైర్మన్ కళమ్మ, గోపాల్ రెడ్డి, ఇంద్ర రెడ్డి, జంగయ్య గౌడ్, ఉపాధ్యాయులు మానస, శిరీషా, కృష్ణా రెడ్డి, బలమని,కుమ్మరి బాలరాజు ,రామస్వామి, సెక్రటరీ సుమలత, లక్ష్మమ్మ,నర్సింలు కందివనం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పత్రిక లోకల్ గైడ్



- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లోకల్ గైడ్ దిన పత్రిక కేలండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మరియు లోకల్ గైడ్ దిన పత్రిక ఎండి చిలకామర్రి రాంరెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పత్రిక లోకల్ గైడ్ దినపత్రిక అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే తన క్యాప్ కార్యాలయంలో లోకల్ గైడ్ తెలంగాణ పత్రిక ఎండి చిలకామర్రి రాంరెడ్డి తో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో షాద్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మాజీ జడ్పీటీసీ వెంకట్ రామ్ రెడ్డి షాద్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య, సీనియర్ నాయకులు ఎండి ఇబ్రహీం మరియు రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ వెంకటేష్, రంగారెడ్డి జిల్లా యాడ్స్ మేనేజర్ శ్రీనివాస్,నియోజక వర్గం నరేందర్ నాయక్, చౌదరి గూడెం రిపోర్ట్ రాములు, కొందుర్గు రిపోర్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తూరు రిపోర్టర్ రవి, పాల్గొన్నారు.



# షాద్ నగర్ ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ కళాశాలలో నూకలు, రాళ్లు కలిసిన బియ్యం





- 'సన్న బియ్యం ఇస్తున్నాం' అన్న ప్రభుత్వ వాదన అబద్ధాల కుప్ప.!
- తక్షణమే నాణ్యమైన వసతులు కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం
- రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న...విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరిక

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 09:** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత అత్యంత దారుణంగా మారిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనంలో నూకలు, రాళ్లు కలిసిన బియ్యం ఇస్తూ ప్రభుత్వ యంత్రాంగం వారి ఆరోగ్యంతో బహిరంగంగా చెలగాటం ఆడుతోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్ రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాలను ఏఐఎస్ఎఫ్ నేతలు సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులను అడిగి తెలుసుకోగా, నెలల తరబడి నాసిరకమైన నూకల బియ్యమే అందిస్తున్నట్లు వారు వాపోయారు. ఈ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థి మాట్లాడుతూ...140 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నాం. నాసిరకమైన నూకల బియ్యం కారణంగా ఆరోగ్యం దెబ్బతింటోంది. చదువుపై ఏకాగ్రత తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ప్రకటనలకే పరిమితమవుతుందని, కానీ క్షేత్రస్థాయిలో మాత్రం గిరిజన కళాశాలల్లో నాణ్యతలేని, తినలేని ఆహారాన్ని విద్యార్థుల ముందుకు నెట్టుతోందని మండిపడ్డారు. రెండు సంవత్సరాలు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యాశాఖను గాలికి వదిలేసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును చీకట్లోకి నెట్టారని ఆరోపించారు. విద్యాబుద్ధులు నేర్పి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో చేర్పిస్తే, ఇక్కడ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆ విద్యార్థుల భవిష్యత్తే అంధకారంలోకి నెట్టబడుతోందని, వారి ఆరోగ్య భద్రతను కూడా బలహీనపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం లేకుండా, మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఎలా ఉత్తీర్ణత సాధిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే గిరిజన కళాశాలలకు నాణ్యమైన సన్న బియ్యం, పరిశుభ్రమైన వంట సామాగ్రి, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

---

## క్షేత్రస్థాయిలో పనిచేసే వారికే పదవులు ఇవ్వాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి పీవీ వెంకటేశ్వర రావు విన్నపం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి9:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తున్నారని, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించే వారికే పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ నేత పీవీ వెంకటేశ్వర రావు కోరారు. శుక్రవారం ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పార్టీ సంస్థాగత బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా పీవీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. కేవలం పదవుల కోసమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిజాయితీగా పనిచేసే వారికి గుర్తింపునివ్వాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాల్లో పార్టీ ప్రస్తుత పరిస్థితిని వివరించేందుకు తమకు ఆహ్వానం పలికినందుకు రాష్ట్ర అధ్యక్షులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్

- బీసీ, ఎస్.సీ, ఎస్.టీ జిల్లా కార్యదర్శి సంగమేశ్వరరావు



**తొలి అక్షరం/ఖమ్మం, జనవరి 9:** అట్టడుగు వర్గాల అభ్యున్నతి అభివృద్ధి చదువుతోనే సాధ్యమని వారికి చదువు విలువ తెలియజేస్తూ అందరికీ పాఠాలు చెప్పిన తొలి సామాజిక ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని బీసీ, ఎస్.సీ, ఎస్.టీ జిల్లా కార్యదర్శి సంగమేశ్వరరావు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి అన్నారు. శుక్రవారం రామన్నపేటలో సంఘం జిల్లా కార్యదర్శి షరీఫాబేగం ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. తదనంతరం జరిగిన సభలో ఉపేంద్ర బాయి మాట్లాడుతూ.. సత్య శోధక్ సమాజ్ వ్యవస్థాపక సభ్యురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సహచరినీ అందరికీ సుపరిచితురాలైన ఫాతిమా షేక్ ఆనాటి ముస్లిం సమాజం నుండి బడుగు బలహీన వర్గాల చదువుల ఆవశ్యకతను గుర్తించి, సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళలకు చదువులు చెప్పించిన ధన్యజీవి ఫాతిమా షేక్ అని కొనియాడారు. ఫాతిమా షేక్ తో పాటు సావిత్రిబాయి పూలే వంటి రోల్ మోడల్ గా నిలిచిన మహిళల స్ఫూర్తితో మన భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య, వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి, ప్రధాన కార్యదర్శి స్పందన, సహాయ కార్యదర్శి కవిత, సలహాదారులు కె.లక్ష్మి, మహాలక్ష్మి, రమ్య, సరోజిని, కృష్ణవేణి, జిల్లా ఇన్చార్జి జాన్ బి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, బహుజన జేఏసీ నాయకులు అర్జునరావు, వీరన్న, వెంకన్న, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమంతో ఆంగ్ల భాషలో నైపుణ్యం సాధించాలి




**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు పై సమీక్ష సమావేశం: హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**తొలి అక్షరం/హన్మకొండ,జనవరి09:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్య క్రమం ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగు పర్చుకొని, తమ భవిష్యత్తు కు బలమైన పునాది వేసుకునేలా అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నులు, కిచెన్ గార్డెన్లు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, అభ్యాస దీపికలు, లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమం అమలు, స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిలు గణనీయంగా మెరుగుపడి, మంచి ఫలితాలు సాధిస్తున్న అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా, జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలు సమర్థ వంతంగా ఉపయోగ పడేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ వహించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలతో కూడిన జాబితాను సిద్ధం చేసి, వారి విద్యా ప్రగతి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో అనేక మంది ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. మిగతా ఉపాధ్యా యులు కూడా అదే స్థాయిలో కృషి చేసి విద్యార్థుల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు (ఎంఈఓలు) తప్పని సరిగా భాగస్వాములు కావాలని, కార్యక్రమానికి సంబంధించిన పుస్తకంలోని ప్రతి యాక్టివిటీ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉన్నట్లయితే వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని, విద్యార్థుల విద్యా ప్రగతిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమంపై కూడా చర్చించారు. పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం (స్నాక్స్) అందించేందుకు 19 రోజులపాటు విద్యాశాఖ, మిగతా 15 రోజుల పాటు ఆ ఖర్చులకు డబ్బులు ఇస్తానని జిల్లా కలెక్టర్ అంగీకరించడంతో డీఈవో, ఎంఈఓ లు, హెచ్‌ఎంలు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి గిరిరాజ్ గౌడ్, ఏఎంఓ మన్మోహన్, ప్లానింగ్ కో..ఆర్డినేటర్ మహేష్, జిసిడిఓ సునీత, సీఎంవో సుదర్శన్ రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. ప్రవీణ్ కుమార్, గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, లెట్స్ ఎన్రిచ్ ఇంగ్లీష్ కార్యక్రమం డీఆర్పీలు, మండల విద్యాధికారులు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## నేటి తరానికి ఆదర్శ ప్రాయులు పాడి మల్లారెడ్డి పాడి చంద్రారెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ,జనవరి09:** తెలంగాణలో ప్రజలు భూస్వామ్య దొరతనం కింద నలిగిపోతున్న తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ వెట్టిచాకిరి విముక్తి కొరకు దున్నేవానికి భూమి దక్కాలని వ్యవసాయ కార్మికులకు కూలి జీతం పెంచాలని సమరశీల పోరాటాలు కొనసాగుతున్న తరుణంలో పాడి మల్లారెడ్డి పాడి చంద్రారెడ్డి కమ్యూనిస్టు ఉద్యమంతో మమేకం కావడం జరిగిందని నేదునూరి రాజమౌళి తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధి లోనిఎల్లాపూర్ గ్రామంలో శు క్రవారంపాడి మల్లారెడ్డి చంద్రారెడ్డి 44వ వర్ధంతిని పాడి రామకృష్ణారెడ్డి, మల్లారెడ్డిలు నిర్వహించగా ముందుగా గోపరాజు భద్రయ్య జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు రాజమౌళి హాజరై వారి స్థూపాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హన్మకొండ తాలూకాలో పాడి మల్లారెడ్డి తాలూకా కార్యదర్శిగా దళితులకు పేద ప్రజలకు పోరంబోకు భూములు, బంజరు భూములు పోరాడి సాధించి పెట్టారని తెలిపారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించినప్పటికీ రైతుల వ్యవసాయ కూలీల శ్రమ జీవుల హక్కుల కొరకు ఎర్రజెండా ఎత్తిపెట్టి అరెస్టులు జైలు జీవితాలను ధైర్యంగా ఎదుర్కొన్న అమరవీరులు పాడి మల్లారెడ్డి, చంద్రారెడ్డి లని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం నిజాయితీగా పోరాడుతున్న సమయంలో అభివృద్ధి నిరోధక పాలకులు భౌతికంగా నిర్మూలించారని అన్నారు. ప్రజల నుంచి వారి ఆశయాలను భావాలను వేరు చేయలేకపోయారు. జయగిరి, అర్వపల్లి, మల్లారెడ్డిపల్లి, మడిపల్లి, సీతంపేట లాంటి అనేక గ్రామాలలో పేద ప్రజలు దళితులు బహుజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించి పెట్టి ప్రజల్ని చైతన్య వంతులు చేసిన విప్లవ వీరులని శ్లాఘించారనీ, కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామాలలో సహపంతి భోజనాలు పెట్టిచ్చి ప్రజలంతా సమానులేనని ఆచరణలో ఆచరించి తేల్చి చెప్పాడని అన్నారు పాడి చంద్రారెడ్డి గ్రామ సర్పంచ్ గా నిజాయితీగా నిస్వార్థంగా పార్టీకి ప్రజలకు సేవలు అందించిన గొప్ప అమరుడని పేర్కొన్నారు. నేడు పాలక వర్గాలు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే ఘనమైన నివాళులని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, సి పి ఐ గ్రామ కార్యదర్శి షేక్ బాబ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి. సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాష బోయిన కుమారస్వామి, ఎర్ర. ప్రకాష్, ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవన బోయిన. కుమారస్వామి బి ఆర్ ఎస్ గ్రామ ప్రెసిడెంట్ దోమల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల. సుదర్శన్, గంగిళ్ళ. భాస్కర్, సిపిఐ నాయకులునేదునూరి. సాంబయ్యలు పాల్గొన్నారు